# రైతన్న మీకోసం కార్యక్రమంలో మంత్రి ఆనం




సంగం పెన్ పవర్ మార్చి 17. సంగం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామంలో ఒక కోటి 35 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతూ గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుంది.మంత్రి ఆనం రాష్ట్రంలో అన్ని దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని తెలిపిన మంత్రి ఆనం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలం అన్నారెడ్డి పాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హాజరయ్యారు..అన్నారెడ్డి పాలెం ఒక కోటి 35 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేశారు.గ్రామంలో రూ.36 లక్షలతో గ్రామ హెల్త్ సెంటర్ ,జల జీవన్ మిషన్ ( జె జె ఎం ) కింద రూ.69 లక్షలతో తాగునీటి పథకం పనులకు శంకుస్థాపనరూ.31 లక్షలతో అంతర్గత పైపులైన్లతో తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన.పల్లిపాలెం వినాయక స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలతో భూమిపూజ..రూ.8.5 లక్షలతో కల్వర్ట్ ప్రారంభోత్సవం. రూ.9 లక్షలతో సచివాలయం సీసీ రోడ్డు,అరుంధతివాడలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రీసర్వే అనంతరం మంజూరైన 481 పాస్ పుస్తకాలను రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు పంపిణీ చేశారు. గతంలో పాస్ పుస్తకాల విషయంలో జరిగిన తప్పిదాలను వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులను చెక్కుల పంపిణీ చేశారు.. మొదట అన్నారెడ్డి పాలెం గ్రామంలో మంత్రి ఆనం కు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని అతి పురాతన కోదండ రామాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

ఈ సందర్భంగా పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.. రైతన్న మీకోసం సభా వేదికపై మంత్రి ఆనం ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట స్థానిక గ్రామస్తులు కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు..

# కెరీర్ డెవలప్మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,మార్చి, 17: స్థానిక ఎస్వీ ఎ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో, తిరుపతి జిల్లా సెట్విన్ సంస్థ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. నరసింహ వర్మ అధ్యక్షత వహిస్తూ, విద్యార్థులు తమ భవిష్యత్ కార్యాచరణను క్రమబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుంటేనే విజయాన్ని సాధించగలరని పేర్కొన్నారు. లక్ష్యసాధనలో స్పష్టత, కృషి, పట్టుదల ముఖ్యమని సూచించారు. ఈ సందర్భంగా సెట్విన్ తిరుపతి జిల్లా సీఈఓ శ్రీ కె. మోహన్ మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసం, పాజిటివ్ థింకింగ్, లక్ష్య నిర్దేశం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. కెరీర్ గైడెన్స్ మోటివేటర్ శ్రీ ఎన్.ఎస్. రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న ఉ పాధి అవకాశాలను వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా. రమేష్ బాబు సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా. వి. మునయ్య, రాజేంద్రుడు, డా. చంద్రమౌళి, డా. సతీష్, డా. సాయి వెంకటేష్, రామ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా శ్రామికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి: డ్వామా సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్





బుచ్చినాయుడు కండ్రిగ,పెన్ పవర్, మార్చి,17 : బుచ్చినాయుడు కండ్రిగ మండలం, పల్లమాల గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను మంగళవారం డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటిని వడిసి పట్టి చెరువులను నింపే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడిన ఆయన, పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు 10 మంది శ్రామికులు ఒక గ్రూప్‌గా ఏర్పడి విధుల్ని పంచుకోవాలని తెలిపారు. గడ్డపార పనులు, మట్టి తవ్వకం, మోసే పనులు వంటి వాటిని సమన్వయంతో నిర్వహిస్తూ ప్రతిరోజూ కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ.307 వేతనం పొందవచ్చని చెప్పారు. వారానికి రూ.1842, సంవత్సరానికి 100 రోజుల పనితో రూ.30,700 వరకు ఆదాయం పొందే అవకాశముందని వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రామికులకు పనిస్థలాల్లో నీడ, త్రాగునీరు, ప్రథమ చికిత్స పెట్టె వంటి సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే శ్రామికులు ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి 11 గంటలకల్లా పూర్తి చేసుకోవడం ద్వారా ఎండ తీవ్రతను నివారించవచ్చని సూచించారు. మండలంలోని ప్రతి పంచాయతీలో కనీసం 25 ఫారం పాండ్లు తవ్వేందుకు రైతులను ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. ఉ పాధి హామీ పథకం ద్వారా పండ్ల, పూల తోటల పెంపకానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రైతులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్.యం.యం.ఎస్ హాజరు వ్యవస్థలో 100 శాతం పారదర్శకత పాటించాలని, శ్రామికుల హక్కులు కాపాడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన విధానాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ జరుగుతుందని, తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమాధికారులు డి. చంద్రశేఖర్ రాజు, ఏ. దేవరి, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, మేట్ రవి, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# న్యాయం అడిగితే బేడీలు... పోరాడితే నిర్బంధాలా?

## "మా జీవితం ఆటవస్తువు కాదు!" -- స్విమ్స్ కార్మికుల ఆవేదన



తిరుపతి పెన్ పవర్ మార్చి 17 శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ లో కార్మికులు చేపట్టిన న్యాయపోరాటం నేడు 19వ రోజుకు చేరుకుంది. యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ కార్మికులు నేడు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని, చేతులకు దారాలను బేడీల్లా చుట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. రవి మరియు గోపి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 19 రోజులుగా కార్మికులు రోడ్లపై కూర్చుని దీక్షలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రాణాలకు తెగించి రోగులకు సేవలు అందిస్తున్న కార్మికుల పట్ల కనీస గౌరవం కూడా చూపకుండా వ్యవహరించడం తగదని విమర్శించారు. శాంతియుతంగా పోరాడుతున్న కార్మికులను నిర్బంధాలతో అణచివేయాలని చూడటం సరైంది కాదని పేర్కొన్నారు.కార్మికులు కళ్లకు గంతలు కట్టుకోవడం ద్వారా "మా బాధలు కనిపించవా?" అనే తమ ఆవేదనను వ్యక్తం చేశారని తెలిపారు. వేతనాలు పెంచకుండా, 'శానిటేషన్' పేరుతో కార్మికుల శ్రమను దోచుకోవడం అన్యాయమని అన్నారు. ఒకే చోట ఒకే విధమైన పని చేస్తున్న కార్మికులకు ఒకే విధమైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల ప్రధాన డిమాండ్లలో శానిటేషన్ విధానాన్ని రద్దు చేయడం, జీతాలను పెంచడం, ఎనిమిది వందల మంది కార్మికులకు న్యాయం చేయడం, ఎటువంటి తేడా లేకుండా అందరినీ కార్పొరేషన్‌లో చేర్చుకోవడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూరి, మారిముత్తు, జనార్ధన్, రాజా, వెంకటేష్, నాగభూషణమ్మ, బాలకృష్ణ, నిషా మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# మృతుని కుటుంబానికి ఉదయగిరి ఎమ్మెల్యే ఆర్థిక సాయం




కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 17 జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామానికి చెందిన చలంచర్ల రమేష్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంగళవారం ఆర్థిక సాయం అందించారు. రమేష్ కుటుంబ సభ్యులకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున 15,000 ఆర్థిక సాయం అందించారు. స్థానిక నాయకులు రమేష్ కుటుంబ సభ్యులకు ఆ నగదును అందించి వారికి ధైర్యం చెప్పారు. అలాగే జమ్మలపాలెం టిడిపి నాయకులు సింగమనేని మనోజ్ కుమార్, షేక్ ఖాజావలి లు తమ వంతు సాయంగా రమేష్ కుటుంబానికి 5000 రూపాయలు నగదు, బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, సర్పంచ్ బుర్రి శ్రీవేణి, టిడిపి నాయకుడు నక్క మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఏపీ రైతు సంఘం మహాసభలకు పిలుపు




శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి, 17 : ఈ నెల 22వ తేదీన శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న ఏపీ రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ల ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ జిల్లాలో రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాల ద్వారా రైతులకు సరైన సహాయం అందడం లేదని అన్నారు. తూర్పు మండలాల్లో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆర్థికంగా కష్టాల్లో ఉ న్నారని, రాష్ట్ర ప్రభుత్వం పంటల కొనుగోలులో విఫలమైందని మండిపడ్డారు. రానున్న మహాసభల వేదికగా రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, నాయకులు అంగేరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కావలి కాలవలో గుర్తు తెలియని మృతి దేహం

సంగం పెన్ పవర్ మార్చి 17. సంగం సమీపంలోని కావలి కాలువలో ఓ గుర్తు తెలియని మృతిదేహం లభ్యమైంది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం మృతుడిది సంగం తిరమణతిప్ప ఎస్టీ కాలనీకి చెందిన కొమరగిరి పెంచలయ్య గా పోలీస్ లు గుర్తించారు.మృతుడి మరణానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పెద్ద మసీదు వీధిలో బిర్యానీ షాపు వద్ద అస్తవ్యస్త పార్కింగ్ -- ట్రాఫిక్‌కు అంతరాయం




శ్రీకాళహస్తి ,పెన్ పవర్, మార్చి,17: శ్రీకాళహస్తి పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్న ఒక బిర్యానీ షాపు వద్ద వాహనాల పార్కింగ్ సమస్య తీవ్రంగా మారింది. షాపుకు వచ్చే కస్టమర్లు తమ మోటార్ సైకిళ్లను రోడ్డుకు అడ్డంగా నిలిపివేయడంతో, ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. ప్రత్యేకంగా సాయంత్రం సమయంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. రహదారి సన్నగా ఉండటంతో వాహనాలు సాఫీగా వెళ్లలేక, తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. స్థానికులు మరియు ప్రయాణికులు ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో షాపు యాజమాన్యం సరైన చర్యలు తీసుకోకపోవడంతో పాటు, మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి, పార్కింగ్‌పై నియంత్రణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పోలీస్ పెట్రోలింగ్ వాహనం చోరీ.. చెరువులో దాక్కొని చిక్కాడు..!




పలమనేరు (చిత్తూరు జిల్లా) : పెన్ పవర్, మార్చి, 17:పలమనేరు నియోజకవర్గం పలమనేరు, గంగవరం మండల కేంద్రంలో మంగళవారం ఉ దయం పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీస్ వాహనాన్ని ఒక వ్యక్తి అపహరించుకుపోయాడు. నిందితుడు అత్యంత వేగంగా వాహనాన్ని నడుపుతూ మార్గమధ్యంలో ఒక ప్రైవేట్ కారును, ఒక ఆటోరిక్షాను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనాలు ధ్వంసమవ్వగా, బాధితులకు గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమైన పోలీస్ బృందాలు నిందితుడిని వెంబడించాయి.

## డ్రోన్ కెమెరాలతో హైటెక్ నిఘా ఏర్పాటు



నెల్లూరు పెన్ పవర్ మార్చి 17. నెల్లూరు జిల్లాలో నేరాలు నియంత్రణకు ఎస్పీ డా. అజిత వేజెండ్ల డ్రోన్ కెమెరాలతో హైటెక్ ని ఘా ఏర్పాటు చేశారు గంజాయి విక్రయాలు బహిరంగంగా మద్యం తాగటం ఈవ్ టీజింగ్ వంటి అసాంఘిక కార్యక్రమంలో పై నిరంత నిఘా ఉంటుంది నిబంధనలను అత్రికమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు ఫిర్యాదుల కోసం డైల్ 112 లేదా1972 సంప్ర దించలన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



నెల్లూరు పెన్ పవర్ మార్చి 17. వేదయపాలెం వెంకటాచలం రైల్వే స్టేషన్లు మధ్య చెన్నై పూరి ఎక్స్ప్రెస్ రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు ఆయనకు 35 సంవత్సరాలు ఉంటుందని . 5.4 అడుగులు ఉన్నాడని రైల్వే ఎస్సై హరి చందన మంగళవారం తెలిపారు కేసు దర్యాప్తులో ఉందని పోస్టుమార్టం నిమితం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వం ఆసుపత్రికి తరలిస్తామని అన్నారు

## శ్రీనుబాబును పరామర్శించిన కావలి ఎమ్మెల్యే



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 17 కావలి రూరల్ మండలం తుమ్మలపెంట కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి వాయిల శ్రీను బాబు అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు లోని సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం హాస్పిటల్ కి వెళ్లిఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించవలసినదిగా డాక్టర్లకు సూచించారు. శీను బాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాలవలో తోసి 4 సవర్ల బంగారంతో పరార్




కోవూరు పెన్ పవర్ మార్చి 17.పడుగుపాడు జమ్మి పాలెం వెళ్లే రహదారి నేషనల్ హైవే బ్రిడ్జి వద్ద ఉన్న కాలవలో వృద్ధురాలు రాజ్యలక్ష్మి అనే పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు కాలువ నుంచి బయటకు తీశారు ఆమె మాట్లాడుతూ కావలిలో ఉన్న తన కొడుకు ఇంటికి బయలుదేరారని అన్నారు తన అక్క కొడుకు సతీష్ బస్సు ఎక్కిస్తానని నమ్మించి రాత్రి 8 గంటల సమయంలో కాలవలో తోసేసి తన వద్ద ఉన్న 4. సవర్ల బంగారాన్ని తీసుకుని వెళ్లిపోయినట్లు తెలిపారు

## నిరుపేద గిరిజనులకు అన్నదానం



కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 17 కావలి పట్టణంలోని జొన్నయగుంట కాలనీలోని నిరుపేద గిరిజనులు 200 మందికి ఎస్ ఎస్ ఎస్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోము శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి ట్రస్టు తరుపున విద్య, వైద్యం, అన్నదానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ ను సొంత నిధులతో నడిపిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి గుడిలో లగేజీ భద్రత లోపం... భక్తుల ఆగ్రహం



శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి,17: ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీకాళహస్తి ఆలయంలో భక్తుల లగేజీ భద్రతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు తమ సామాన్లు, మొబైల్ ఫోన్లు మాయమవుతున్నాయని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కొంతమంది భక్తులు ఆలయంలోని లగేజీ కౌంటర్ వద్ద తమ బ్యాగులు, మొబైల్ ఫోన్లు భద్రపరిచినప్పటికీ, దర్శనం ముగించుకుని తిరిగి వచ్చేసరికి అవి కనిపించలేదని తెలిపారు. దీనిపై వారు అక్కడి సిబ్బందిని ప్రశ్నించినా సరైన సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో భక్తులు ఆగ్రహానికి గురై, దేవస్థానం అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. అయితే భక్తుల ఆరోపణలపై ఇప్పటివరకు స్పష్టమైన స్పందన లేకపోవడం గమనార్హం. ఆలయంలో రోజూ వేలాది మంది భక్తులు దర్శనం కోసం వస్తుండగా, ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భక్తుల భద్రత, వారి సామాన్ల రక్షణ విషయంలో దేవస్థానం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, లగేజీ కౌంటర్ల వద్ద సీసీటీవీ పర్యవేక్షణను పెంచాలని, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానికులు మరియు భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు మరింత పెరిగే అవకాశముందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలలో స్వీయరక్షణ శిక్షణ విజయవంతంగా ముగింపు



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,మార్చి, 17 : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గత 40 రోజులుగా నిర్వహించిన పీఎం ఉష సాఫ్ట్ కాంపోనెంట్స్‌లో భాగమైన "సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ గర్ల్స్" శిక్షణ కార్యక్రమం ఈరోజుతో విజయవంతంగా ముగిసింది. విద్యార్థినులకు స్వీయరక్షణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన బెల్ట్ టెస్ట్‌లో విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఇద్దరు విద్యార్థినులకు గ్రీన్ బెల్ట్స్, ఎనిమిది మందికి ఆరెంజ్ బెల్ట్స్, మిగిలిన వారికి యెల్లో బెల్ట్స్‌తో పాటు ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహరావు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా, రవి మాస్టర్ మరియు సరిత మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించారు. అదనంగాపీఎంఉషకోఆర్డినేటర్ వి.కే. దీనదయాల్, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ నర్రా లక్ష్మీ, అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసంపెంపొందినట్లు కళాశాల వర్గాలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో లిటిల్ ఏంజెల్ విద్యార్థుల ప్రతిభ



గూడూరు, పెన్ పవర్, మార్చి,17: నూజివీడులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో లిటిల్ ఏంజెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. యు-10 రికర్వ్ విభాగంలో ఇనుకూర్తి వెంకట సాయి గోల్డ్ మెడల్ సాధించగా, జిపాలెం కార్తీక్ రెడ్డి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. యు-10 ఇండియన్ రౌండ్‌లో కోలె అనంత లక్ష్మి నరసింహ బ్రాంజ్ మెడల్ సాధించారు. అలాగే యు-13 కాంపౌండ్ విభాగంలో పల్లం లక్ష్మి షణ్ముఖ మణిదీప్, గౌతమ్, ఎం. జయంత్ కస్తూరి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 26 నుంచి గుంటూరులో జరిగే జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నమః శివాయ, కారస్పాండెంట్ బి. శ్రీకాంత్ రెడ్డి విజేతలను, కోచ్ టి. శివశంకర్‌ను అభినందించారు.

## ఉగాది పండుగ మన సంస్కృతి, చరిత్రకు ప్రతీక -- కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్.




తిరుపతి/పెన్ పవర్ /మార్చి 17: భారతీయ సంస్కృతి, చరిత్రలో ఉగాది పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉందని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ కేవలం కొత్త సంవత్సరం ప్రారంభం మాత్రమే కాకుండా భారతీయుల సంప్రదాయం, చరిత్ర, సంస్కృతిని గుర్తు చేసే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహనుల మహారాజు గౌతమీపుత్ర శాతకర్ణి భారతదేశ చరిత్రలో గొప్ప పరాక్రమశాలి రాజుగా నిలిచారని తెలిపారు. శాతవాహన వంశానికి ఆయన అత్యంత గొప్ప ప్రతిష్టను తీసుకొచ్చారని చెప్పారు. శాలివాహన లేదా శాతవాహన వంశం దాదాపు నాలుగు శతాబ్దాలకు పైగా భారతదేశంలోని విస్తారమైన ప్రాంతాలను పరిపాలించి దేశ సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషించిందన్నారు.ఉగాది పండుగ సందర్భంగా తయారు చేసే ఉగాది పచ్చడి జీవితం యొక్క ఆరు రుచులను సూచిస్తుందని రవికుమార్ వివరించారు. తీపి, పులుపు, చేదు, ఉప్పు, కారంపు, వగరు వంటి రుచులు జీవితంలో ఎదురయ్యే సుఖాలు, దుఃఖాలు, విజయాలు, పరీక్షలను సూచిస్తాయని చెప్పారు. అందుకే ఉగాది పండుగ మన జీవితాన్ని మధురంగా మార్చే సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.అలాగే సంప్రదాయ పండుగల ద్వారా మన సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ కళలు, వృత్తులు, ముఖ్యంగా కుమ్మరి వృత్తి భారతీయ సంప్రదాయానికి మూలస్తంభమని ఆయన పేర్కొన్నారు. ఈ వృత్తిని రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## టీటీడీ అక్రమాలపై భూమన బృందంపై టీడీపీ ఆగ్రహం



శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి ,17 : తిరుమల మరియు తిరుపతి నగరాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆయనకు హెచ్చరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థాన పరిధిలో ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలని పేర్కొన్నారు. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం, భౌతిక దాడులకు ప్రయత్నించడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు వెలుగులోకి వస్తుండడంతో భూమన కరుణాకర్ రెడ్డి మరియు వైవీ సుబ్బారెడ్డి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ 29న పరకామణి నుంచి విదేశీ కరెన్సీ దొంగతనం ఘటనలో పట్టుబడ్డ వ్యక్తిని విడిపించడంలో భూమన కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. అలాగే 2025 జనవరి 11న బంగారు బిస్కెట్ చోరీ ఘటనలో పట్టుబడ్డ వ్యక్తిని కూడా గతంలో విధుల్లోకి తీసుకున్నారని విమర్శించారు. తిరుపతి నగర ప్రతిష్ఠను దెబ్బతీసేలా చర్యలు కొనసాగుతున్నాయని, వైసీపీ నాయకులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరథాచారి, మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య, డా. ఎం. ఉమేష్ రావు, బీమాల భాస్కర్ ముదిరాజ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, గంగనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు లో ఘోర రోడ్డు ప్రమాదం -- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు





గూడూరు, పెన్ పవర్, మార్చి,17: నెల్లూరు జిల్లా గూడూరు రూరల్ పరిధిలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక ఎల్ఐసి కార్యాలయం సమీపంలో ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొన్న బైక్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఎస్ఆర్ ల్యాబ్‌లో పనిచేస్తున్న రఘు (35) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై గూడూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

## బి ఆర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలి కాకాణి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 17. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వి.ఆర్. సీ.సెంటర్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం, తిరుపతి గ్రాండ్ రిడ్జ్ హోటల్ దగ్గర టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలపై అమానుష దాడి చేసి మళ్ళీ వారి మీదే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసిన కూటమి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు ధర్నా కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి స్థానిక మహిళా నేతలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సాధ్యమైనంత తక్కువ దూరంలో అమరావతి కోసం కంకర, ఇసుక




అమరావతి : పెన్ పవర్, మార్చి, 17: అమరావతికి అవసరమైన కంకర, ఇసుక, మట్టి వంటివి సులభంగా లభించేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని గనులశాఖ ముఖ్యకార్యదర్శి ఎంకె మీనా తెలిపారు. అమరావతి నిర్మాణ పనులు చేపడుతున్న మేఘా, ఎన్‌సిసి, బిఎస్‌సిపిఎల్, ఆర్‌విఆర్ సంస్థల ప్రతినిధులతో మీనా, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు మంగళవారం వెలగపూడి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సిఎం సూచన మేరకు మైనింగ్‌లో అన్ని రకాల అనుమతులూ ఇస్తామని తెలిపారు. కాంట్రాక్టర్లకు సాధ్యమైనంత తక్కువ దూరంలోనే ఇవన్నీ దొరికేలా చూస్తామని చెప్పారు. ఇసుక, గ్రావెల్, కంకర, మట్టి ఎంత అవసరమో నివేదిక సమర్పిస్తే దానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారు. కృష్ణా జిల్లాలో అటవీ అనుమతులు ఇబ్బందులు ఉన్నాయని కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు తెలపగా.. అలాంటివి ఏమైనా ఉంటే వెంటనే పరిష్కారం చూపాలని తెలిపారు.

# ఎంపీ వేమిరెడ్డి కృషితో జిల్లాలో నెట్వర్క్ బలోపేతం

నెల్లూరు పెన్ పవర్ మార్చి 17. నెట్వర్క్ లేని గ్రామాల్లో ఇకపై ప్రజలకు అందుబాటులోకి రానున్న టెలికాం సేవలు ఎంపీ కి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఆయా గ్రామ ప్రజలు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లాలో నెట్వర్క్ సమస్యలకు పరిష్కారం దొరుకుతోంది. ఆయన కృషితో 18 టవర్స్ మంజూరు చేసిన కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ మేరకు ఆదేశాలిచ్చారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మొబైల్ నెట్వర్స్ సమస్యలను టెలికం సభ్యులు, స్థానిక గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో స్పందించిన ఎంపీ.. నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని కారణంగా ఆయా గ్రామాల్లో ప్రస్తుతం మొబైల్ సేవలు అందుబాటులో లేవని కేంద్ర టెలికాం, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. టవర్స్ ఏర్పాటుతో ఇ-గవర్నమెంట్ సేవల పంపిణీ, ఆన్‌లైన్ విద్య, డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్థిక చేరిక, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు మరియు మొబైల్ కనెక్టివిటీపై ఆధారపడిన ఇతర ముఖ్యమైన సేవలను మెరుగుపరచవచ్చని వివరించారు. టవర్ల పరిధిలో లేని గ్రామాల్లో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు సంబంధిత శాఖ 18 టవర్స్ మంజూరు చేసింది. డిజిటల్ భారత్ నిధి (డిబిన్ ), టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్, మౌలిక సదుపాయాల భాగస్వామి అయిన ఇండస్ టవర్స్ ద్వారా 18 టవర్స్ ఏర్పాటు కానున్నాయి. వీటిని 2026, డిసెంబర్ నాటికి ఏర్పాటు చేసేలా కేంద్ర మంత్రి సంబంధిత శాఖకు ఆదేశాలిచ్చారు. నియోజకవర్గాల వారీగా టవర్ల మంజూరు వివరాలు.(డిజిటల్ భారత్ నిధి, ఇండస్ టవర్స్ ). ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం మహిమలూరు, అనుమసముద్రంపేట మండలం చౌట భీమవరం, అనంతసాగరం మండలం వరికుంటపాడు, మర్రిపాడు మండలం చిలకపాడులో టవర్ మంజూరు అయ్యింది. కోవూరు నియోజకవర్గం ఇందుకూరు పేట మండలంలోని గంగపట్నం, కొడవలూరు మండలం ఆలూరుపాడు, విడవలూరు మండలం ఊటుకూరులో టవర్స్ మంజూరయ్యాయి. ఇక కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలంలోని ప్రముఖ దేవాలయం మాలకొండ కు టవర్ మంజూరు చేశారు. కావలి నియోజకవర్గం అల్లూరు మండలం అల్లూరుపేట, బోగోలు మండలం జువ్వలదిన్నె, కావలి మండలం చలంచర్ల, దగదర్తి మండలం దుండిగం గ్రామాల్లో టవర్స్ మంజూరు అయ్యాయి. ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి మండలం కొండాయపల్లి, వరికుంటపాడు మండలం మహమ్మదపురం, విరువూరు, సీతారామపురం మండలం వేంపల్లి తోక, కొండాపురం మండలం వెలిగండ్ల, దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామాలకు టవర్స్ మంజూరు చేశారు. జిల్లాలో నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. కొత్తగా టవర్స్ మంజూరుతో ఆయా గ్రామాల ప్రజలు, స్తానిక ప్రజా ప్రతినిధులు, టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో తమకు ఇక నెట్వర్క్ సమస్యలు తొలగనున్నాయని హర్షం వెలిబుచ్చుతున్నారు.



# ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్ధసారథి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు : తెలుగుదేశం పార్టీ నాయకులు

సూళ్లూరుపేట, పెన్ పవర్, మార్చి 17 సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,పార్థసారథి దంపతులకుపలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో మంగళవారం ఎమ్మెల్యే దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,పార్థసారథి దంపతులకు శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నిత్యా కృష్ణారెడ్డి,వినుకొండ ధనంజయ,మైలారి రాజశేఖర్, ఇమ్మిడి శెట్టి వెంకటేశ్వర్లు,పలువురు నాయకులు శాలువాలు కప్పి,సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ప్రజల మన్ననలు అందుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.




# రైతులకు అండగా ప్రభుత్వం

పాచిపెంట: పెన్ పవర్, మార్చి, 17: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి రైతుకూ అండగా నిలుస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులకు సాగునీరు, విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని కర్రివలస పంచాయతీ అమ్మవలసలో రైతన్నా మీకోసం -- మెగా పాడి పశువుల పంపిణీ కార్యక్రమం ఐటిడిఎ, వ్యవసాయ -- పశు సంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గానికి 650 నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలో వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని ప్రకటించారు. ఐటిడిఎ -- ట్రైకార్ ద్వారా గిరిజనులకు పాడి పశువులను నేడు పంపిణీ చేసుకుంటున్నామన్నారు. సుమారు రూ.5.86 కోట్ల వ్యయంతో 451 యూనిట్లు గల 902 పశువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ ద్వారా గ్రామాల వద్దే వైద్య సేవలు అందిస్తారని, పాడి రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గోకుల షెడ్, క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు, జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం పోస్టర్లు, బ్యానర్లను మంత్రి కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. పాల క్యాన్లను, పీఎండిఎస్ నవధాన్యాల బస్తాలను, 451 పాడి పశువుల కొనుగోలు కొరకు రూ. 5,86,30,000 చెక్కును మంత్రి పంపిణీ చేశారు. కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి అందే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దష్టి సారించామని అన్నారు. అనంతరం మంత్రి, కలెక్టర్ కలిసి రైతుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. పాడి రైతులకు చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎస్.మన్మధరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, ఎపిఒ పి.మురళీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ, ఐటిడిఎ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ధర లేక మొక్కజొన్న రైతు దిగాలు

పార్వతీపురం: పెన్ పవర్, మార్చి, 17: మన్యం జిల్లాలో మొక్కజొన్న పంట అధిక విస్తీర్ణంలో సాగవుతోంది. ఈ ఏడాది ఈ సీజన్‌లో 9లక్షల క్వింటాళ్ల వరకు మొక్కజొన్న దిగుబడి అయ్యే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 31 వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా చేతులెత్తేస్తోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ప్రయివేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొక్కజొన్న క్వింటాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 కాగా మార్కెట్లో వ్యాపారులు రూ.1600 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతు క్వింటాకు రూ.800 వరకు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఎకరా మొక్కజొన్న సాగు చేస్తే 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. అంటే ఒక ఎకరానికి రైతులు సుమారు రూ.25వేలు వరకు నష్టపోయే పరిస్థితి నెలకొంది. జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ, కొమరాడ, కురుపాం, గరుగుబిల్లి, పార్వతీపురం, జియ్యమ్మ వలస, పాలకొండ, సీతంపేట మండలాల్లో మొక్కజొన్న ఎక్కువగా సాగు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడం లేదు. ప్రభుత్వం పేరుకే మద్దతు ధర ప్రకటించినా ఆచరణలో రైతులకు దక్కని పరిస్థితి నెలకొంది. ఎకరా భూమి లో మొక్కజొన్న సాగు చేయడానికి అయ్యే ఖర్చు సుమారు రూ.30వేల వరకు ఉంటుంది. గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.వ్యాపారుల సిండికేట్‌ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర అందని ద్రాక్షలా మారింది. కనీస మద్దతు ధర రూ.2400గా ప్రకటించినా అది దక్కడం లేదు. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారులకే విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రయివేటు వ్యాపారులు సిండికేట్ ఏర్పడి క్వింటాలు మొక్కజొన్న రూ.1600 నుంచి రూ.1750 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు క్వింటాలుకు 800వరకు నష్టపోతున్నారు.ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: బీజేపీ శిక్షణా మహాభియాన్‌లో వక్తలు

గూడూరు, పెన్ పవర్, మార్చి,17: గూడూరు పట్టణంలోని విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో బీజేపీ దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణా మహాభియాన్ కార్యక్రమం గూడూరు అర్బన్ మండల అధ్యక్షుడు కే. దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్న రాటకొండ విశ్వనాథం, కండ్రిగ ఉమా, సిద్ధలయ్య, మల్లకుప్పం శేఖర్, ప్రశాంతి రాజులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా , గూడూరు అర్బన్ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రైతన్న కోసం కార్యక్రమంలో కూటమి నేతలు



కోవూరు పెన్ పవర్ మార్చి 17. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రోగ్రాం రైతన్న మీకోసం ఈ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు ఇనమడుగు గ్రామంలో కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు ఇనమడుగు గ్రామంలో రైతన్న మీకోసం ప్రోగ్రాంలో. పాల్గొనడం జరిగింది. రైతు భరోసా కేంద్ర అధికారులతో కలిసి

కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి ఇనమడుగు గ్రామ ఎంపీటీసీ కొల్లారెడ్డి సునీల్ రెడ్డి ఇనమడుగు ఉపసర్పంచ్ చేజర్ల మోహన్ ఇనమడుగు గ్రామ అధ్యక్షులు తోట రామచంద్రారెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి సునీల్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం సంక్షేమాన్ని మాత్రమే కాదు సంపద సృష్టించే వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుంది రైతుకు నేరుగా మద్దతు ఇవ్వడమే కాకుండా రైతు స్వయం సమృద్ధిగా ఎదిగే వేదికను సృష్టిస్తుంది రైతుకు నీరు విత్తనం ఎరువు సాంకేతికత యంత్రాలు రుణం మార్కెట్ ప్రాసెసింగ్ పరిహారం అన్ని ఒక సమగ్ర విధానం లో మా ప్రభుత్వ లక్ష్యమని 'కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి కొల్లారెడ్డి సునీల్ రెడ్డి తెలియజేశారు.

# సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు కావాలి : విసి

కడప : పెన్ పవర్, మార్చి, 17: సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు కావాలని యోగివేమన విశ్వావిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యులు డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో డిబిటి స్పాన్సర్డ్ నానో మెటీరియల్స్, డివైజెస్, టెక్నాలజీస్ అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. అతిథులుగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్, ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. కె. జ్ఞానేశ్వర్, వై.వీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండా రాజా శేఖర్, విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస్‌రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ భవిష్యత్తు స్థిరపడటానికి సరైన కెరీర్ ఎంపిక చాలా ముఖ్యమైందన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తాము చదువుకున్న రోజుల్లో పరిశోధనలకు అవకాశాలు తక్కువగా ఉండేవని, ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదురయ్యేవని గుర్తుచేశారు. ప్రస్తుతం సైన్స్, ఇంజినీరింగ్ రంగాలలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జాతీయ సదస్సులో ప్రసంగించిన ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె. జ్ఞానేశ్వర్ నానో మెటీరియల్స్, డివైజెస్, టెక్నాలజీస్ వంటి ఆధునిక రంగాలు భవిష్యత్తు పరిశోధనలకు కీలకమని పేర్కొన్నారు. జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే ఈ సదస్సుకు 70 పరిశోధనాపత్రాలు వచ్చాయన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా సావనీర్ను ఆవిష్కరించారు.




# బిఆర్ నాయుడు వ్యవహారంపై వైసిపి మహిళా నాయకుల నిరసన



తిరుపతి సిటీ : పెన్ పవర్, మార్చి, 17: టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వ్యహారం వైసిపి, కూటమి నాయకుల మధ్య తిరుపతిలో గొడవకు దారి తీసింది. వివరాల్లోకెళితే... టిటిడి చైర్మన్ బిఆర్. నాయుడు వివాహేతర సంబంధం వ్యవహారంపై వైసిపి మహిళా నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆయన బస చేసిన తిరుచానూరు సమీపంలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్ ముందు నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. దీంతో టిడిపి, కూటమి నాయకులు జెబి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని వైసిపికి వ్యతిరేకంగా నినదించారు. మహిళలు హోటల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో కూటమి నాయకులు వారిని అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు భౌతిక దాడికి దిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలతో పాటు నవీన్ అనే వైసిపి కార్యకర్తకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తిరుచానూరు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, బిఆర్ నాయుడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి నాయకులను అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. దీంతో వైసిపి సమన్వయకర్త భూమన అభినరురెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పరామర్శించారు.

# జువ్వలదిన్నెవద్ద సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ వల్ల మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నట్లయితే ప్రభుత్వం వాటిని ముందుండి పరిష్కరిస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ.కొల్లు రవీంద్ర అన్నారు......





నెల్లూరు పెన్ పవర్, మార్చి, 17: మంగళవారం స్తానిక కాలేక్తోరేట్ లోని తిక్కన ప్రాంగణములో జరిగిన మత్స్యకారులు మరియు అధికారులతో ముఖా ముఖి కార్యక్రమములో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మత్స్యకారులు మరియు అధికారులతో సుదీర్ఘ చర్చ అనంతరం మంత్రి కోల్లు రవీంద్ర పాత్రికేయులతో మాట్లాడుతూ చాలా రాష్ట్రాలు, దేశాలు సైతం సదరు సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటుకై పోటీ పడుతున్నాయన్నారు. సమస్యలు ఏమైనా స్థానిక నాయకుల సహకారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ స్థానికులు మరియు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశము నిర్వహించడం జరిగిందన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు వల్ల మత్స్యకారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందిని, మత్స్య సంపద ఎక్కడ ఉన్నది, సైక్లోన్ మరియు అల్ప పీడనాల వల్ల సముద్రంలో ఇరుక్కొన్న వారిని రక్షించవచ్చని తెలిపారు. సుమారు రెండు వేల అయిదు వందల కోట్ల రూపాయల పెట్టుబడులతో 29 ఎకరాలలో డిఫెన్సు పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఉత్సాహము, తపన నేర్చుకోవాలనే దృక్పదం ఉన్న స్థానిక యువతకు ఉపాధి అవకాశం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 114 ఎకరాలలో హార్బరును ఏర్పాటు చేయడం జరిగిందని, ముందు చూపుతోనే అనుబంద పరిశ్రమలు ఏర్పాటుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఆకాశం ఉందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు మంచి గిరాకి ఉందన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ కంపెనీ చేసిన బోట్ల పరీక్షకి కేవలం 150 మీటర్లు కేటాయించడం జరిగిందని. పరిశ్రమల ఏర్పాటుకై స్థానికులు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. 2014- 15 లోని ముందు చూపుతో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రోత్సాహించారన్నారు. కృష్ణ పట్నం పోర్టు ఏర్పాటు ద్వారా నెల్లూరు రూపు రేఖలు మారాయన్నారు. 20 పాయింట్ల పాలసి అమలు ద్వారా రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ సోదీర్గ పోరాటం తరువాత కృష్ణ పట్నం పోర్టుకు ప్రత్యామ్న్యాయంగా జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బరు ఏర్పడిందన్నారు. ఎక్కడా లేనివిదంగా జెట్టి మరియు మినీ హార్బరు స్థానంలో మెగా హార్బరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 288 కోట్ల రూపాయలతో హార్బరు ఏర్పాటు చయడం జరిగిందనారు. మంత్రి కోల్లు రవీంద్ర నెల్లూరులోని పోర్టుల పై, మత్స్య కారులపై మంచి అవగాన ఉందన్నారు. జువ్వల దిన్నె హార్బరును స్తానిక శాసనసభ్యులు ఆద్వర్యములో నిర్వహణ కమిటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు స్థానిక శాసన సభ్యులు కావ్య కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజికవర్గ మత్స్యకారులకు మంచి ఆస్తి జువ్వల దిన్నె హార్వారు అని కొనియాడారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెన్ ఏర్పాటు వల్ల ఎలాంటి అసౌకర్యం కలుగదన్నారు. దళారులతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ కు అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజులలో మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. 990 మీటర్ల జెట్టి తోపాటు సుమారు 1250 బొట్లు పనిచేస్తున్నాయన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ ఏర్పాటుద్వారా జి.పి.యస్ విధానము ద్వారా మత్స్య సంపద కనుగొన వచ్చున్నారు. అంతే కాకుండా విపత్తుల సమయంలో తప్పి పోయిన మత్స్యకారులను రక్షించుకొనే అవకశం ఉంటుందన్నారు. కార్యక్రములో తొలుత మత్స్య శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హార్బరు విశేషాలను తెలియచేసారు. ఈ కార్యక్రమములో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి ,రాం గోపాల రెడ్డి, షిప్ యార్డ్ చైర్మన్ సత్య, డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "తప్పు చేసిన వారిని వదిలి ప్రశ్నించే వారిని జైలుకు పంపుతారా - కాకాణి"




నెల్లూరు పెన్ పవర్, మార్చి, 17: అక్రమ కేసు లో నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా"కాకాణి గోవర్ధన్ రెడ్డి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గం. కూటమిపాలనలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారులి కూటమి నాయకులు పెట్టించే అక్రమ కేసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎవరూ భయపడటం లేదు సత్యనారాయణ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారులి. సత్యనారాయణ రెడ్డి జైలు నుండి బయటకు వచ్చిన తరువాత కూడా కూటమి నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎండ కడతాడులికాకాణి (స్రోలింగ్ పాయింట్స్ రాష్ట్రంలో, జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీద కక్షపూరితంగా కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారుమాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సత్యనారాయణ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక రీచ్ ను పరిశీలించి అక్కడ జరుగుతున్న అవినీతి పై ప్రశ్నించారు కూటమి నాయకుల అవినీతి, అక్రమాలను, ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు, కేస్ తో సంబంధంలేని సెక్షన్లు నమోదు చేసి సత్యనారాయణ రెడ్డి ని జైలుకు పంపారు- స్థానికంగా ఉండే అధికారులు గుర్తుపెట్టుకోవాలి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట చేయమని చెప్పిన మీ పై అధికారులు రేపటి రోజు తమకు సంబంధం లేదని తప్పుకుంటారు క్రింది స్థాయి ఉద్యోగులు ఇక్కడే ఉద్యోగాలు చేయాలి , మీ పై అధికారుల మాటలు విని తప్పుడు కేసులు పెట్టి, జైలుకు పంపితే మీరే రేపు ఇబ్బందులు పడతారు గుర్తుంచుకోండి - చంద్రబాబు నాయుడు పాలనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు, తప్పుడు సెక్షన్ లు ఎలా పెట్టాలో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో కూడా పైనుండే చెబుతున్నారు పోలీసులు కూటమిన నాయకులు చెప్పిన విధంగా ఫిర్యాదు తీసుకొని సెక్షన్లు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేస్తున్నారు- టిడిపి నేతలు చేస్తున్న ఆకృత్యాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నా చంద్రబాబు నాయుడు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాడుబిఆర్ నాయుడు రాసలీలలు బయటకొచ్చినా అతన్ని టీటీడీ చైర్మన్ పదవిలోనే కొనసాగిస్తున్నాడు బాధ్యత కలిగిన ఎంపీ స్థానంలో ఉండి మార్గదర్శగా ఉండవలసిన మహేష్ యాదవ్ డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడు మహేష్ యాదవ్ మీద చర్యలు తీసుకోకుండా తూ తూ మంత్రంగా షోకాజ్ నోటీసులు ఇచ్చి, సస్పెండ్ చేస్తున్నట్టు భ్రమ కల్పించి, చేతులు దులుపుకున్నారు కూటమి నాయకులకు ఒక న్యాయం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నాయకులకు ఒక న్యాయమా సత్యనారాయణ రెడ్డి ఏ 1, ఏ 2 గా వివాదారహితుడైనటువంటి కిలివేటి సంజీవయ్య గారి మీద కేసులు నమోదు చేయడం కూటమిపాలనకు పరాకాష్ట సత్యనారాయణ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ గా పని చేస్తూ కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎదిరిస్తూ పేదలకు అండగా నిలుస్తుంటాడు సత్యనారాయణ రెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపి, సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద తప్పు చేశారు జైలు నుండి వచ్చిన తర్వాత సత్యనారాయణ రెడ్డి విస్వరూపం చూడబోతున్నారు కూటమి నాయకులు అక్రమ కేసులతో భయపెట్టినంత మాత్రాన భయపడేవాళ్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎవరూ లేరు - కూటమి నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలు , అన్యాయాలను, ప్రశ్నిస్తాం, మీ ఉడత బెదిరింపులకు భయపడం కూటమి పాలనలో అన్యాయాలకు పాల్పడేవారికి రేపు అనేది ఒకటి ఉందని నాయకులు మర్చిపోవచ్చు కానీ అధికారులు మర్చిపోవద్దు అధికారులు రిటైర్ అయినా సరే మీ అక్రమాలు మీద విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం కూటమి నాయకులు చెప్పిన విధంగా నడుచుకుంటూ వారి అడుగులకు మడుగులు వత్తుతూ, ఊడిగం చేస్తూ సంకల గుద్దుకుంటున్న అధికారులు రేపు మీ కుటుంబాలు ఏ విధంగా ఇబ్బందులు పడతాయో ఒకసారి ఆలోచించుకోండి - ఈరోజు అధికారులు చేస్తున్న పాపాలు రేపు మీ పాలిట శాపాలుగా మారి జైలు పాలవుతారు జాగ్రత్త నాయకులు చెప్పి వెళ్ళిపోతారు రేపు ఇబ్బందులు పడవలసింది అధికారులే నెల్లూరు జిల్లా ఎస్పీ ని తిరుపతి ఎస్పీ ని ఒకటే కోరుతున్నా, కూటమి నాయకులు చెప్పిన విధంగా కాకుండా ప్రతి ఒక్క అంశం మీద క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోండి విశిష్టమైన బాధ్యత పోలీసు అధికారుల మీద ఉంది కూటమిపాలనలో సర్వం దోపిడి మయం అవుతుంది, ప్రశ్నించిన వారిపై దాడులు చేసి అక్రమ కేసులు పెడుతున్నార చివరికి కూటమి నాయకులు చేస్తున్న అన్యాయాలను చిత్రీకరించేందుకు వెళ్లిన మీడియా వారి మీద కూడా అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా శాంతిభద్రతలు దిగజారుతున్నాయి ఇటువంటి అక్రమ కేసులలో పోలీసులు పాలుపంచుకోవద్దు పోరాడడం మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు మాకు ఇచ్చిన ధైర్యం కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచి పోరాడుతూ ఉంటాం - కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మీద జరిగిన దాడి, ఆయన మీద నమోదు చేసిన అక్రమ కేసులను ఖండిస్తున్నాం

# కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో ఎమ్మెల్యే ఇంటూరి భేటీ



కందుకూరు పెన్ పవర్, మార్చి, 17: ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు , జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి గతో... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సాయంత్రం భేటీ అయ్యారు. కందుకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సిబ్బంది తగినంతమంది లేరని, వి ఆర్వో సహా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ కారణంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అనేక ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. వీలైనంత త్వరగా రెవిన్యూ శాఖలో ఖాళీలు భర్తీచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఇంకా నియోజవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి వారితో చర్చించారు. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్‌కు ఎంపికైన కట్టుబడిపాలెం విద్యార్థులు అభినందించిన కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



దగదర్తి పెన్ పవర్, మార్చి, 17: దగదర్తి మండలం, చెన్నూరు సమీపంలోని కట్టుబడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ కు ఈ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు.


ఎంపికైన విద్యార్థులు:

సి హెచ్. హారిక ఎన్ . దయశ్రీ పి . శ్రీనాథ్

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ వీ సుబ్బారావు, విద్యార్థులతో కలిసి కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే విద్యార్థులను సాదరంగా ఆహ్వానించి, వారికి శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి ప్రత్యేకంగా సత్కరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇటువంటి జాతీయ స్థాయి ఉపకార వేతనాలకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన కొనియాడారు.


పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో విద్యార్థుల విజయానికి తోడ్పడిన వారితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు: ప్రసాద్ (ఆంగ్ల ఉపాధ్యాయులు) నర్సింగ్ శ్రీనివాసులు (గ్రామస్తులు)వేముల వెంకట రమణయ్యజనార్ధన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా నాయకులు మరియు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# చలంచర్ల ,ఎస్సీ కాలనీ ,ప్రాథమిక పాఠశాలను డైట్ లెక్చరర్ పద్మజ సందర్శించడం జరిగింది.





కావలి పెన్ పవర్, మార్చి, 17: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తరగతుల వారీగా పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు చదవడం ,రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు తప్పక రావాలని చెప్పడం జరిగింది.జి ఎఫ్ ఎల్ యన్ కార్యక్రమం సక్రమంగా నిర్వహించి, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకత శ్రద్ధ వహించి వారు ఎ గ్రేడ్ కి వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. తర్వాత పాఠశాల పరిసరాలను ,మరుగుదొడ్లను మధ్యాహ్నం భోజన పథకమును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్తానయ్య సిఆర్పి వెంకట్రావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది..




# రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయ్యేదెప్పుడు?





నెల్లూరు పెన్ పవర్, మార్చి, 17: దగదర్తి మండల కేంద్రం నుండి చెన్నూరు మీదుగా బుచ్చిరెడ్డిపాలెం వరకు గల 19 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనుల జాప్యంపై స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2021వ సంవత్సరంలో సుమారు 21 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ పనులు నేటికీ పూర్తికాకపోవడం గమనార్హం. అసంపూర్తి పనులతో ఇబ్బందులు: మందకొడిగా పనులు: గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ పనులు ప్రారంభంలో వేగంగా సాగినా, ఆ తర్వాత నిధుల లేమి లేదా ఇతర కారణాల వల్ల నత్తనడకన సాగుతున్నాయి. ప్రజల ఆగ్రహం: రోడ్డును తవ్వి వదిలేయడంతో వాహనదారులు, ముఖ్యంగా చెన్నూరు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు సక్రమంగా నిర్వహించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యం: ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, రోడ్డు పనుల పర్యవేక్షణ కరువైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# సర్వేపల్లి సమగ్ర అభి వృద్ధే నా లక్ష్యం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



నెల్లూరు పెన్ పవర్, మార్చి, 17: వైసీపీ పాలనలో అభివృద్ధి లేక పేరుకుపోయిన సమస్యలుకూటమి ప్రభుత్వంలో మళ్లీ అభివృద్ధి పనుల పరుగులుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్ తో సర్వేపల్లి ప్రగతి మనుబోలు మండలం గురువిందపూడిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికిన గురువిందపూడి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకం జలజీవన్ మిషన్ లో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకుతో పాటు సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవంరూ.36 లక్షలతో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణానికి శంకుస్థాపనగురువిందపూడిలో పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందిఐదేళ్ల తర్వాత కూటమి పాలనలో ప్రతి ఊరిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి జరగక సమస్యలన్నీ పేరుకుపోయాయి ఇప్పుడు నిధుల సమస్య ఉన్నా ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాంగురువిందపూడి వాసుల సౌకర్యార్థం హైవే నుంచి ఊళ్లోకి వచ్చే రహదారిని కూడా బాగు చేస్తాం గురువిందపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పిస్తాం నాలుగు గ్రామాల విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, క్రీడామైదానం ఏర్పాటుకు దాతలు ముందుకొచ్చి భూమి ఇవ్వాలని కోరుతున్నానుభూమి ఇచ్చిన దాత పేరును హైస్కూలుకు పెడతాం..దాతలు స్పందించాలి